ఇంటి పన్ను వసూళ్లపై దృష్టిపెట్టాలి

అధికారులతో ప్రజా సమస్యలపై చర్చిస్తున్న డీసీ శ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 3: ఇంటి పన్నుల వసూళ్లపై సిబ్బంది దృష్టి పెట్టాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సిబ్బందికి సూచించారు. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజా సమస్యలు, ఇంటి టాక్స్ వసూళ్లపై అధికారులతో డీసీ సమీక్షించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ ఇప్పటికే ఇంటి పన్నులు బకాయిలు పడిన యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. ప్రజా సమస్యలపై స్పందించాలని అధికారులను ఆదేశించారు.మౌలిక వసతులపై దృష్టి సారించాలని,పెండింగ్లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ నరసింహారెడ్డి, ఈఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగింపు

ఘట్కేసర్లో జేసీబీతో అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న రెవెన్యూ అధికారులు

ఘట్ కేసర్, మార్చి 3: ఘట్కేసర్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 117లోని ప్రభుత్వ సీలింగ్ భూమిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను మండల రెవెన్యూ అధికారులు సోమవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ డీఎస్. రజిని మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే కూల్చివేయడంతో పాటు క్రిమినల్ కేసులునమోదు చేస్తామని హెచ్చరించారు.

కాప్రా: మండలం పరిధిలోని సర్వే నంబర్ 710లో అక్రమ కట్టడాలు తహసీల్దార్ సుచరిత ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది సోమవారం కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

సమస్యలను పరిష్కరించాలి

రామంతపూర్ ,మార్చి 3: నాచారం డివిజన్ పరిధిలోని కాలనీల్లో సమస్యలపై సోమవారం బీజేపీ నాయకులు పోతగాని గోపాల్ గౌడ్ ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తెచ్చారు. డివిజన్ పరిధిలో కొన్ని ఏండ్లగా పరిష్కారం కానీ డ్రైనేజీ సమస్య, సీసీ రోడ్లు, మ్యాన్హోల్ సమస్యలను ఎంపీతో చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో సంప్రదించి నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, శ్రీధర్ రెడ్డి, హనుమంత్ బిరాధర్, యోగేశ్వర్ రెడ్డి,గోపి, నవీన్ చింటూ, క్రాంతి కుమార్, రాజేశ్,మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే



చర్లపల్లి డివిజన్ వీఎన్ఆర్డ్డినగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు, కాలనీవాసులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

చర్లపల్లి, మార్చి 3: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని వీఎన్ఆర్డ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్ని కాలనీ నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. వీఎన్ఆర్డ్డినగర్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, కాలనీల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరామిరెడ్డి,కనకరాజుగౌడ్, గౌరవ అధ్యక్షుడు సప్పిడి శ్రీనివాస్రెడ్డి, కోశాధికారి రామచంద్రం, ఉపాధ్యాక్షులు వాసుదేవారెడ్డి, వీరయ్య, రంగారెడ్డి, సంయుక్త కార్యదర్శులు హనుమంత్రెడ్డి, బాల్ రాజు, బుచ్చిరెడ్డి, రవీందర్రెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శులు రాజేందర్రెడ్డి, బాల్రెడ్డి, నగేశ్, రాజశేఖర్ రెడ్డి, సలహాదారులు తిరుపతయ్యగుప్తా, సూర్య భగవాన్,లక్ష్మణ్చారి, లక్ష్మణ్సింగ్, వరప్రసాద్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్: హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వీధినంబర్ 8లోని గిరిజనబస్తీలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్తో కలిసి ప్రారంభించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ చేతన హరీశ్ , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, జైనవీన్, దినేశ్ , వీరేందర్ గణేశ్, కిశోర్, శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 3: ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి వాటినిపరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 100 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్ను కలెక్టరేట్లో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టాలి

ఘట్ కేసర్, మార్చి 3: విద్యాలయాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రతి ఒక్కరు ఎండగట్టి మంత్రులు, ఎమ్మెల్యేలను నిలదీయాలని గురుకుల్ విద్యాలయ పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ నాయకులు మర్రి కాశయ్య కోరారు. ఘట్కేసర్ పట్టణంలోని గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు చేపట్టిన సేవ్ గురుకుల్ ఉద్యమంలో భాగంగా సోమవారం మర్రి కాశయ్య ఉత్తరాలను సీఎం, మంత్రులకు పోస్ట్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్, పూర్వ విద్యార్థులు ప్రేమ్ కుమార్, వెంకటేశ్,కుమార్, శశిధర్, ఆంజనేయులు, జైపాల్ రెడ్డి, రమేశ్, మహేశ్వర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సతీశ్తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు ఉత్తరాలను పోస్ట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కాశయ్య, పూర్వవిద్యార్థులు

రంజాన్ను శాంతియుతంగా జరుపుకోవాలి

కీసర, మార్చి 3: శాంతియుతవాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. కీసర పోలీసుస్టేషన్లో సోమవారం ముస్లిం మత పెద్దలతో రంజాన్కు సంబంధించి శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ పండుగకు సంబంధించి ప్రార్థనలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో కీసర ఎస్సైలు, పోలీసు సిబ్బంది, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

శామీర్పేట, మార్చి 3: ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జీనోమ్ వాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం..లాల్గడి మలక్పేట గ్రామానికి చెందిన రాగుల రమేశ్ కొడుకు రాగుల నాగరాజు అలియాస్ రాజు(21) తండ్రితో కలిసి సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం మల్లన్న గుడి పరిసరాల్లో చెట్టుకు ఉరి వేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న జీనోమ్వాలీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు.

మల్లికార్జునస్వామికి ఎమ్మెల్యే పూజలు

స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

శామీర్పేట,మార్చి 3: మండలంలోని అలియాబాద్, శామీర్పేట, తుర్కపల్లి గ్రామాల్లో మల్లికార్జున స్వామి కల్యాణో త్సవం, అగ్నిగుండాలు, గొలుసులు తెంపుట, బోనాల ఊ రేగింపులతో ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. జాతర సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పెద్దగొల్ల, యాద వకురుమ సంఘాల నేతలు, ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్, మాజీ ఎంపీపీ ఎల్లూభాయి బాబు, మాజీ జడ్పీటీసీ అనితలాలయ్య, సర్పంచ్లు బాలమణి, కిశోర్ యాదవ్, గుర్క కుమార్, కవితవేనుగోపాల్రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సుదర్శన్, రేణుకామహేందర్రెడ్డి, శ్రీనివాస్, అశోక్, తిరుపతిరెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు,

శానిటేషన్,ఎంటమాలజీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

సర్కిల్ డీసీకి వినతి పత్రం సమర్పిస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీసీ బోస్

కాప్రా, మార్చి 3: జీహెచ్ఎంసీలో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్, ఎంటమాలజీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ కాప్రా సమితి ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వీసీ బోస్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ జగన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వీసీ బోస్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో విధులు నిర్వహించే శానిటేషన్,ఎంటమాలజీ విభాగం కార్మికులకు జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి డ్యూటీలు వాళ్ళ కుటుంబ సభ్యులకు గానీ వాళ్ల బంధువులకు ఇవ్వాలని, కార్మికులకు హెల్త్ కిట్లు, సబ్బులు, నూనెలు ,మాస్కులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ విభాగం అధ్యక్షుడు శంకర్రావు,ప్రధాన కార్యదర్శి సాయిలు, మలేరియా విభాగం ప్రధాన కార్యదర్శి బి.సాలయ్య, జాన్, శివయ్య,నరసింహ, శివ ,శంకర్, ఎల్లయ్య, పోచయ్య, రాజు, రాములు ,ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

ఎల్ఆర్ఎస్ స్కీమ్లో 25 శాతం రాయితీపై ఫీల్డ్ వెరిఫికేషన్ సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటగోపాల్

శామీర్పేట, మార్చి 3: ఎల్ఆర్ఎల్ స్కీమ్లో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ(తగ్గింపు)ను మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఫీల్డ్ వెరిఫికేషన్ కోసం సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్స్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.ఎంఏయూడీ నియమ నిబంధనలు అధికారులకు, మున్సిపాలిటీలోని వివిధ డెవలపర్స్కి వివరించడంజరిగిందన్నారు. జీవో ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై 25 శాతం రాయితీ కల్పించిందన్నారు. మున్సిపల్ పరిధిలో విస్తృత స్థాయిలో ప్రచారం, కాల్ సెంటర్, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు.ప్రొహిబుటెడ్ ల్యాండ్స్, వాటర్ బాడీస్కి 200 మీటర్లకు బయట ఉన్న వాటిని తక్షణమే గుర్తించి ఈనెల 31వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్ ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు, వార్డు అధికారులకు ఆదేశించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ల అధికారులు, అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, ఆపరేటర్లు, ఆర్పీలు, డెవలపర్స్ పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్: ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఈనెల 31 లోపు ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి సూచించారు.మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఎల్ఆర్ఎస్పై మున్సిపల్ అధికారులతో ఎల్ఆర్ఎస్పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఫీజు చెల్లించేందుకుగాను మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. సెలవు దినాల్లో ఈ సేవలు వినియోగించుకోవచ్చు అని, దరఖాస్తుదారునికి ఏమైనా సందేహాలు మున్సిపల్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటేశం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోచారం: ఎల్ఆర్ఎస్పై ప్రభుత్వం కల్పించిన 25 శాతం అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని పోచారం కమిషనర్ వీరారెడ్డి సూచించారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బందికి ఎల్ఆర్ఎస్పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో కొత్తగా ఇటీవల విలీనమైన గ్రామాల నుంచి ఎల్ఆర్ఎస్ కోసం దాదాపు 17వేల దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.ప్రభుత్వం ఇందుకోసం మార్చి 30 వరకు 25 శాతం తగ్గింపును వర్తింప జేస్తుందని కమిషనర్ వివరించారు ఈ సమావేశంలో మేనేజర్ నిర్మల, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

కాప్రా: అనుమతి లేని లేఅవుట్లు/ప్లాట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్)దరఖాస్తు దారులు మార్చి 31 లోపు క్రమబద్ధీకరణ రుసుము చెల్లించి ప్రభుత్వం ప్రకటించిన 25% రాయితీ తగ్గింపును సద్వినియోగం చేసుకోవాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ సూచించారు.ఎల్ఆర్ఎస్కు సంబంధించి విధి విధానాలపై అధికార్లతో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సందేహాలు తొలగించేందు కు కాల్ సెంటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని డీసీ అన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని ప్లానర్లు ఆర్కిటెక్ట్తో సమావేశం నిర్వహించి, ప్రభుత్వం ప్రకటించిన రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా అధికారులను డీసీ ఆదేశించారు. సర్కిల్ డిప్యూటీ సిటీ ప్లానర్ టౌన్ ప్లానింగ్ కృష్ణమోహన్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నాక్ ఇంజినీర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మేడ్చల్:అనాధికార లే అవుట్లు, పాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం మరోసారి కల్పించిన ఎల్ఆర్ఎస్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగి రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

సెలవు రోజులలో సైతం హెల్ప్ డెస్క్ పని చేస్తుందని, ధరఖాస్తుదారులకు ఎల్ఆర్ ఎస్పై సందే హాలుంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చ న్నా రు. వివరాలకు దరఖాస్తుదారులు 5666796368, 88865 89543 నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై కమిషనర్ నాగిరెడ్డి లైసెన్స్డ్ టౌన్ ప్లానర్స్(ఎల్టీపీల)కు అవగాహన కల్పించారు. ఆయనతో పాటు ఈ సమావేశంలో టీపీఎస్ రాధాకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

ఘట్కేసర్: ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల31లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకుంటే 25% రాయితీ వర్తిస్తుందని ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ బి చంద్రశేఖర్ తెలిపారు. ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ 2020 సంవత్సరంలో రూ.1 వెయ్యి చెల్లించి ఎల్ఆర్ఎస్ కోసం రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఫీజులో 25శాతం రాయితీ పొందాలని ఆయన కోరారు. అదేవిధంగా ఆగస్టు 2020కి ముందు అనుమతి లేని లే ఆవుట్లలో 10శాతం ప్లాట్లు రిజిస్టేషన్ అయ్యి మిగతా కానీ వాటిని కూడా సబ్రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టేషన్తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము కూడా చెల్లించి ఫీజులో 25 శాతం రాయితీ పొందగలరని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలనికమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు.

మూతపడ్డ కెమికల్స్ ఫర్టిలైజర్ కంపెనీని తెరవాలి

కంపెనీ ఎదుట ఫ్లకార్డులతో నిరసన తెలుపుతున్న యునియన్ నాయకులు

రామంతపూర్,మార్చి3: మూతపడ్డ హైదరాబాద్ కెమికల్ ఆండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కంపెనీని మళ్లీ ఓపెన్ చేయాలని ఆ కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారంమౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఆ కంపెనీని యూనియన్ నాయకులు వెళ్లి పరిశీలించారు. ఆనంతరం జయశంకర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ అధ్యక్షులు వి.మురళీ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం. జాన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రధానంగా వ్యవసాయానికి ఉపయోగపడే ఎరువులు, సల్ఫ్యూరిక్ యాసిడ్, సల్ఫర్ పాస్పెట్,ఫర్టిలైజర్స్ మిక్సర్, నత్రజని, హైడ్రోక్లోరిక్ యాసిడ్, మెగ్నీషియం సల్ఫేట్ వంటి ఉత్పత్తులను అందించిన కంపెనీగా ఎంతో పేరుందన్నారు. లాభాల్లో ఉన్న కంపెనీనీ ఏపీ స్టేట్ అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్ జా యింట్ వెంచర్గా తీసుకున్నారన్నారు.ఆగ్రో ఇండస్ట్రీస్ నిర్లక్ష్యంతో 30 సంవత్సరాల క్రితం 1987 జూలై 3న లిక్విడేటర్ను అపాయింట్మెంట్ చేసినప్పటికీ పూర్తి ప్రాసెస్ చేయకుండా కంపెనీనీ మూసేశారన్నారు. సరైన సెక్యూరిటీ లేని కారణంగా ఆ కంపెనీలో ఎం తో విలువైన మిషనరీ పాడైపోవడంతో పాటు దొంగల పాలైందన్నారు. దాదాపు 24ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కంపెనీ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వివరించా రు. ఇప్పటికే కంపెనీ భూములు దాదాపు 50 శాతం వరకు కబ్జాలకు గురైనట్లు వారు పేర్కొన్నారు. కంపెనీ భూముల్లో టెరిటరీ ట్రీట్మెం ట్ వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రిని, సంబంధిత మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి సమస్యను విన్నవిస్తామన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కంపెనీని తిరిగి ప్రారంభించేందకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అన్యాక్రాంతమైన కంపెనీ భూములను హైడ్రా ద్వారా స్వాధీనం చేసుకోవాలని యూనియన్ నాయకులు కోరారు.ఈ సమావేశంలో యూనియ న్ వర్కింగ్ ప్రసిడెంట్ సత్తయ్య, జాయింట్ సెక్రటరీ మల్లేశ్, జాకబ్ తదితరులున్నారు.

9న జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం

బాలానగర్,మార్చి3: జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం రాందేవ్ రావు దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీన కూకట్పల్లి వివేకానందనగర్ కాలనీలోని దవాఖాన ప్రాంగణంలో వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు.రాందేవ్రావు దవాఖాన యాజమాన్యం జర్నలిస్టుల సంక్షేమానికి వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించేందుకు సుముఖంగా ఉందని తెలిపారు.వైద్య పరీక్షలు చేసుకోవాల్సిన వారు 5వ తేదీలోపు తన పేరు కుటుంబ సభ్యుల వివరాలు పత్రిక పేరు ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈనెల9న ఉదయం 6 గంటల నుంచి వైద్య పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

మియాపూర్, మార్చి 3 : శ్రీల గార్డెన్స్ లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సోమవారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో, సకాలంలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. కాలనీలలో మెరుపైన రవాణా సౌకర్యం కోసం సౌకర్యవంతమైన రహదారుల నిర్మాణాన్ని ప్రాధాన్యతతో పూర్తి చేస్తున్నట్లు కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈ సంతోష్, నవీన్,కాలనీ వాసులు సంతోష్, ఫణి, చేతన్, గోపాల్ , వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. డివిజన్ గురించిన హై టెన్షన్ లైన్లో విజయదుర్గ అమ్మవారి ఆలయ 18వ వార్షికోత్సవానికి కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్ రావుతో కలిసి కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. పూజలు చేసి ఆశీర్వాదం అందుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా పాదరక్షలు పంపిణీ

నేరేడ్మెట్, మార్చి 3: వాజ్పేయినగర్లోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మల్కాజిగిరి కోర్టు న్యాయవాది రంజిత సోమవారం ఉచితంగా పాదరక్షలు పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతి రోజు చెప్పులు లేకుండా స్కూలుగా రావడం చూసి తన మనస్సు చలించిపోయింది. వెంటనే స్పందించి 146 మంది విద్యార్థులు ఉన్నారని తెలుసుకొని సోమవారం చెప్పులను ఉచితంగా అందజేశారు. పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, సుమవేణి, అపర్ణ, కుమారస్వామిగౌడ్, సంతోష్ యాదవ్, అనిల్, వరాణాసి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

మల్కాజిగిరి, మార్చి 3: అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. యాప్రాల్ బాలాజీనగర్కు చెందిన భారతి నాయిని(74)ని కూతురు గాయత్రి తల్లిని సీతాఫల్మండిలోని వృద్ధాశ్రయంలో గత సంవత్సరం నవంబర్ 3న చేర్పించింది. మహాశివరాత్రి పండుగకు భారతి యాప్రాల్లోని ఇంటికి వెళ్లింది. తిరిగి 1న కూతురు గాయంత్రి తల్లిని వసంత పురికాలనీలోని ఎస్ఆర్ ఓల్డ్ ఏజ్ హోంలో చెర్పించింది. 2న సాయంత్రం ఓల్డ్ ఏజ్ హోం నుంచి సాయంత్రం కూతురు గాయత్రికి ఫోన్ చేసి భారతి నాయిని మరణించిందని తెలిపారు. మరణించిన తల్లి భారతి నాయిని మృత దేహాన్ని కూతురు గాయత్రి తీసుకుని సతీఫల్మండి నుంచి వెళ్తుండగా గాయత్రి సోదరి వచ్చి వ్యాన్ను ఆపింది. అక్కడ జరిగిన గొడవతో చిలకలగూడ పోలీసులు జోక్యం చేసుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

చర్లపల్లి, మార్చి 3: గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన చర్లపల్లి పోలీస్స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. డివిజన్ పరిధి భరత్ నగర్లోని అందు శ్రీరాం హోటల్ వద్ద గుర్తు తెలియని మృతదేహం(26)పడి ఉండటంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చెరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం న